మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పల్లెల్లో బెల్టు షాపుల్లో బహిరంగంగా దర్శనమిస్తున్న మద్యం బాటిళ్లు

పల్లెల్లో.. బెల్టు జోరు..!

మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్ 02 ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధల ప్రకారం బెల్టుషాపులకు పర్మిషన్ లేదు. కేవలం వైన్ షాపుల్లో మాత్రమే మద్యం అమ్మాలి, కానీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు వెలుస్తున్నారు. ప్రతి గ్రామంలో 10కంటే ఎక్కువ సంఖ్య లోనే ఏర్పాటు అయ్యాయి. డిసెంబర్ 31న ఎక్కువ అమ్మకాలె జరిపేలా నిర్వాహకులు టార్గెట్ పెట్టుకుంటున్నారు.దీనిని అడ్డుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూళ్లు తీసుకొని, పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వైన్స్‌లలో, బెల్టు షాపు నిర్వాహకులకు ఒక్కో బాటిల్ పై రూ.10 అదనంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ గ్రామంలో ఎక్సైజ్ ఆఫీసర్లు పట్టించుకుంటే ఆ సరుకును తామే ఇస్తామని హామీ కూడా ఇస్తున్నట్లు సమాచారం. ఇటీవల వైన్స్ టెండర్లు దక్కించుకున్న వారు గ్రామీణ ప్రాంతంలో బెల్టు షాప్ నిర్వహించే వారిని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది. బెల్టు షాపుల పేరుతో ఎదేచ్ఛగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. దీంతో ఉదయం నుండి అర్ధరాత్రి వరకు అమ్మకాల జోరు కొనసాగుతోంది. మద్యం ప్రియుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని గ్రామాల్లో రోడ్ల వెంట దాబాలు, హోటళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తు న్నాయి. వాటిలో నిబందలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి.

ఏ సమయంలోనైనా మద్యం లభిస్తుంది..

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ గ్రామాల్లో కిరాణ షాపుల పేరుతో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు, తాండాలు అనే తేడా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసి మందుబాబులకు రాచ మర్యాదలతో మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. అయితే మద్యం ప్రియుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని బాటిల్ పై ఏమ్మార్పీ కంటే రూ.10నుంచి రూ.50 అదనంగా వసూలు చేసుకుంటున్నారు. వీంతో వారి వ్యాపారం మాడు క్వార్టర్లు..ఆరు బీర్లుగా కొనసాగుతోంది.

గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టు షాపులు సమయపాలన లేకుండా తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఎప్పుడు తలుపు తట్టినా మందు లభిస్తోంది. దీంతో కూలీ చేసుకుంటూ జీవనం కొనసాగించే నిరుపేదలు బెల్టు షాపులకు అలవాటుపడి పనులకు సైతం పోకుండా నిత్యం గ్రామాల్లో మద్యం మత్తుల్లో ఉంటున్నారు.

నిషేదిత ప్రాంతాలలో మద్యం అమ్మకాలు..

ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పాఠశాలలు, దేవాలయ పరిసరాలలో కూడా ఎదేచ్ఛగా బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇంతా నడుస్తున్నా.. ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని..

జిల్లాలోని ఓ బెల్టు షాపు దగ్గర తాగి పడేసిన ఖాళీమద్యం సీసాలు



బెల్టు షాపులు తొలగించాలి....

గ్రామాల్లో అడుగడుగునా బెల్టుషాపులు ఉండడంతో వీధుల్లో నడవడానికి ఇబ్బందిగా ఉంది. ఇంట్లో మగవారు పని చేసి మొత్తం తాగడానికే ఖర్చు పెడుతున్నారు. దయ చేసి అధికారులు బెల్టుషాపులను తొలగించాలి..

వారణాసి కల్పన
బీజేపీ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు

యువకులు బానిసలవుతున్నారు..

యువకులు, విద్యార్థులు మద్యానికి బానిసలు అవ్వడం బాధాకరం. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించడంతో రాత్రి అయితే గొడవలు జరుగుతున్నాయి. అధికారులు బెల్టు షాపులు లేకుండా చూడాలి...

సంతోష్ కుమార్ యాదవ్
బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి

- వివరాలు 2లో..

● విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్టు షాపులు.. ● డిసెంబర్ 31ని దృష్టిలో పెట్టుకొని వ్యాపారం.. ● "మామూలు" గా తీసుకుంటున్న అధికారులు..

అచ్చంపేట సిద్ధిపేట అయ్యేనా.?

-కేంద్రం నిధులతో పల్లెల అభివృద్ధి... - కుట్ర పూరితంగా బీజేపీపై ఆరోపణలు చేస్తున్న టీఆర్ఎస్ - బీజేపీ అసెంబ్లీ నాయకులు సతీష్ మాదిగ

సమావేశంలో మాట్లాడుతున్న దేవినేని సతీష్ మాదిగ

వంగూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త:గత ఎనిమిదేళ్లుగా టీఆర్ఎస్ పాలనలో అచ్చంపేటను సిద్ధిపేటగా మారుస్తానని స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సభలు, సమావేశాల్లో ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప అచ్చంపేటను అభివృద్ధికి అమడదూరం చేస్తున్నారని బీజేపీ అసెంబ్లీ నాయకులు దేవినేని సతీష్ మాదిగ దుయ్యబట్టారు. శుక్రవారం వంగూరు మండల పరిధిలోని డిండిచింతపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి సతీష్ మాదిగ, శ్రీకాంత్ భీమ,మేడ్చేల్ జిల్లా ఇన్‌చార్జి వేముల నరేందర్‌రావు, పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవినేని సతీష్ మాదిగ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి మరో సిద్ధిపేటగా మారుస్తానని గత 8 సంవత్సరాలుగా చెబుతున్నారు కానీ అచ్చంపేటను అభివృద్ధి పర్చడంలో నిర్లక్ష్యం వహిస్తూ అచ్చంపేట ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని, అచ్చంపేట సిద్ధిపేట అయ్యేదెప్పుడని ఆయన ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటుచేసి వాటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప నిధులు కేటాయించడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పల్లెల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తే స్మశాన వాటిక, సింటిగ్రేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనాలు, మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు పలు కార్యక్రమాలను చేపట్టి రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయిస్తుందని తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నారే తప్ప పల్లెల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్రంలో బలోపేతం కాకుండా కుట్ర పూరితంగా రాష్ట్ర టీఆర్ఎస్ పార్టీ నాయకులు కుట్రలు పన్ని ఎమ్మెల్యేల కొనుగోలు విషయం తెరపైకి తీసుకొచ్చి బీజేపీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారే తప్ప మరోకటి లేదని ఆయన పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్‌లో గెలిచి టీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుబోయి ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న వారిని ముఖ్యమంత్రికి భజన చేసే ఎమ్మెల్యేలను కేసీఆర్ చేయించిన పీకే సర్వేలో ఓడిపోతారని తెలిసిన వారిని బీజేపీ పార్టీ కొనుగోలు చేయాల్సిన అవసరంలేదని,పబ్బం గడుపుకోవడానికే బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు భీమయ్య, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గసభ్యులు ఈశ్వర్,మండల ప్రధానకార్యదర్శులు జగన్మోహన్‌రెడ్డి,చిల్వేరు సైదులు, నర్సిరెడ్డి,శివస్వామి,ఆంజనేయులు,పరమేష్‌యాదవ్,వెంకటయ్య, పరమేష్‌యాదవ్,విష్ణు, గిరిసాగర్,నాయకులు రాములు, సురేష్, రమేష్, విష్ణు, అంజి, యాదయ్య, కృష్ణయ్య, రమేష్, రాఘవేందర్, మహేష్, జానయ్య, శ్రీశైలం, నాగేష్‌గౌడ్, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

వ్యవసాయంలో యాంత్రీకరణ కోసమే రైతు వేధికల ఏర్పాటు..

● రైతువేధికలతో సాగులో మెలుకువలు నేర్చుకోవచ్చు..
● ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా జెడ్పీ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్

కల్వకుర్తి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:రైతులు చేస్తున్న వ్యవసాయాన్ని యాంత్రీకరణ పద్ధతిలో నిర్వహించుకునేందుకు రైతు వేధికలు ఎంతగానో దోహద పడుతాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా జెడ్పీ చైర్మన్ ఠాకూర్ బాలాజీసిం గ్‌లు అన్నారు. రాష్ట్రంలోని రైతును రాజు చేయడమే సీఎం కేసీఆర్ ఏకైక లక్ష్యమని, ఆ దిశగ రాష్ట్ర ప్రభుత్వం అడుగు లేస్తుందని ఆయన అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామం లో రైతు వేధిక భవనాన్ని గ్రామ సర్పంచ్ బొల్లె సుశీల ఈశ్వర యృతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయ ణరెడ్డి, జిల్లా జెడ్పీ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్మన్‌లు మాట్లాడుతూ రూ.22లక్షల వ్యయంతో రైతు వేధికల నిర్మాణం చేపట్టామని, రైతు చేసే వ్యవసాయానికి ఆధునిక పద్ధతులు, శాస్త్రీయ విధానం తెలుసు కునేందుకు రైతు వేధికల ద్వారా సమావేశాలు నిర్వహించి ఎప్పటిక ప్పుడు భూసార పరీక్షలు, ఎరువులు, తదితర విషయాలపై రైతుల కు అవగాహన కల్పించేందుకు నివేధికలు ఉపయోగించుకునే విధం గా తయారు చేశారని వారు తెలిపారు. రాబోవు 5 సంవత్సరాల్లో రైతు వేధిక

రైతు వేధిక భవన ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

రైతు వేధిక భవన శిలఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జెడ్పీచైర్మన్

ఫలితాలు రాష్ట్ర ప్రజలు చూస్తారని, రాష్ట్రంలో ప్రభుత్వ రికార్డుల ప్రకారం 60లక్షల రైతులు ఉన్నారని, వారందరి కుటుంబాలను లెక్కిస్తే సుమారు 2.05 కోట్ల మంది అవసరాల నిమిత్తం వ్యవసాయ పనులు ఆధారపడి ఉన్నాయని, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే ఇతర రంగాలు సైతం పురోగతి సాధిస్తుందన్నారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పర్చేందుకు ఎకరానికి రూ.5వేలను రైతుబంధు క్రింద అందించడంతో పాటు ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతు కుటుంబాన్ని ఆదుకోవడానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను అందించి రైతు పక్షపాతిగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని అన్నారు. 24గంటల విద్యుత్ సరఫరా చేస్తూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పర్చడంతో రైతన్న కష్టలను కడతేర్చి అప్పుల బాధ నుంచి రైతులను విముక్తి చేస్తున్నారని వారు అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, వృద్ధులకు, వికలాంగులకు, వితంతవులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ అందిస్తూ మూడు పూటల భోజనాన్ని అందిస్తు పెద్ద కొడుకులా నిలుస్తున్నారన్నారని కొనియాడారు. అదే విధంగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ భవన్ నిర్మానానికి, సీసీ రోడ్డు పనులకు వారు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోతుగటి భరత్‌ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

మన ఊరు మనబడి పనులను పక్షంలోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
ఆర్‌అండ్‌బి ఏఈ, కాంట్రాక్టర్‌పై ఆగ్రహం
పాఠశాలలో రికార్డుల పరిశీలన
విద్యార్థుల హాజరుశాతం పెంచాలని ఆదేశం

నారాయణపేట,డిసెంబరు 02 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం ఉదయం గుండుమాల్, భోగారం, కోస్గి, సర్జకాన్‌పేట్ గ్రామాలలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్ మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులను పర్యవేక్షించారు. పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని ఎస్ఎంసి సభ్యులు,సర్పంచ్‌లను ఆదేశించారు. జిల్లాలో మన ఊరు మనబడి కింద కోస్గి మండలంలో 21 పాఠశాలలను మొదటి విడతలో ఎంపిక చేసుకోవడం జరిగిందని, ఎంపిక చేసిన వాటిని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల

మన ఊరు మనబడి పనులు పర్యవేక్షిస్తున్న కలెక్టర్

ప్రకారం చేయాల్సిన పనులలో జాప్యం లేకుండా విద్యుత్ ఫ్లోరింగ్, మరుగుదొడ్లు, పెయింటింగ్, పాఠశాల ప్రహరీగోడ నిర్మాన పనులను పక్షం రోజులలో పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండుమాల్‌ను సందర్శించి అక్కడ ఉన్న ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్జఖాన్‌పేట విద్యార్థులు కలెక్టర్‌కు పువ్వులు ఇచ్చి స్వాగతం పలికారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి చేరుకోవాలని విద్యార్థుల పట్ల శ్రద్ధను పెంచాలన్నారు. క్లాస్‌రూమ్‌లలో బోధించే సమయంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సహాయంతో బోధించాలని తప్పనిసరిగా అవసరమున్న - మిగతా2లో..

ఓటరు జాబితాలో పేర్లు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి..

సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ నితేష్‌కుమార్ వ్యాస్

మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 02 ప్రభాతవార్త : ప్రత్యేక ఓటరు సవరణ జాబితా 2023 రూపకల్పనలో అర్హత గల ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో పేర్లు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ నితేష్‌కుమార్ వ్యాస్ తెలిపారు. శుక్రవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ నితేష్‌కుమార్ వ్యాస్ రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో, జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన విడియో సమావేశంలో పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వెంకట్రావు అదనపు కలెక్టర్ సీతారాంతో కలిసి ఈ విడియో సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ నితేష్‌కుమార్ వ్యాస్ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు సవరణ జాబితా 2023 రూపకల్పనలో భాగంగా అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని,ఓటరు నమోదు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి అర్హులకు ఓటుహక్కు కల్పించాలని, విద్యాసంస్థల్లో విద్యార్థులు అందరు తమ పేరును నమోదు చేసుకునేలా చర్యలు తీసుకునేలా చేర్పులు, మార్పులు చేసి తుది ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ, 2022 నవంబర్ 9 నుండి 30 నవంబరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకలక్ష 49 వేల 975 ఫారం 6 దరఖాస్తులు రాగా, 19 వేల 298 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, అలాగే ఫారం 7 దరఖాస్తులు 43 వేల 839 స్వీకరించి, 9 వేల 605 డిస్పోజ్ చేయడం జరిగిందని, ఫారం 8 దరఖాస్తులు 38 వేల 762 దరఖాస్తులు స్వీకరించి 7 వేల 782 దరఖాస్తులు డిస్పోజ్ చేయడం జరిగిందని, మిగతా పెండింగ్ దరఖాస్తులు వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. 2 కోట్ల95లక్షల85 వేల నాలుగు ఓటర్లకుగాను ఒకకోటి 67లక్షల 91 వేల 349 మంది 6బి ఫారం ఇచ్చి ఆధార్ లింక్ చేసుకోవడం జరిగిందని 56.76 శాతం ఆధార్ లింక్ దరఖాస్తులలో 42.69 శాతం ఆన్‌లైన్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎస్.వెంకట్రావు

ద్వారా 14.07 ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయిలో ఓటరు నమోదు అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పోలింగ్ బూత్ స్థాయిలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ విడియో సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సీతారాం,ఆర్డీఓ అనిల్, డిఆర్‌డిఓ యాదయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్‌ను పకడ్బందిగా నిర్వహించాలి...

- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 02, ప్రభాతవార్త: ప్రత్యేక ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ క్యాంపెయిన్‌ను పకడ్బందిగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు బాధ్యతలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. 2023 ఎన్నికల సంవత్సరం అయినందున 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన ప్రతి యువతకు, ప్రతి వికలాంగులు, ట్రాన్స్ జెండర్లు, ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించేందుకు ఈ ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం, అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ శని, ఆదివారాల్లో ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఓటర్ జాబితాలో పేర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా వచ్చిన ధరఖాస్తులను బీఎల్ఓలు ఎప్పటికప్పుడు గరుడ యాప్‌లో నమోదు చేయాల్సి ఉందన్నారు. ఎక్కడైన బీఎల్ఓ పోలింగ్ స్టేషన్‌లో ఉపస్థితి లేదు అని తెలిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేసి ఉన్నందున అందులో మార్పు చేర్పులు చేసుకోదలచిన ఓటర్లు సైతం ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌ను సద్వినియోగం చేసుకునే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నిరుద్యోగ సమస్యపై .. తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

మాట్లాడుతున్న బిజెవైఎం నాయకుల

మక్తల్,డిసెంబరు 02 ప్రభాతవార్త : నియోజకవర్గ కేంద్రంలో బిజెవైఎం రాష్ట్రశాఖ పిలుపు మేరకు బిజెవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని 2018 ఎన్నికల్లో కెసిఆర్ హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి రూ.3016 వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిలాల రవికుమార్‌రెడ్డి, మక్తల్‌మండల బిజెవైఎం అధ్యక్షులు చాపలవెంకటేష్,బిజెవైఎంటౌన్ ఉపాధ్యక్షులు నీలవర్ధన్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు సాయి,నర్వ మండల బిజెవైఎం అధ్యక్షులు రాయచూరు శ్రీనివాస్ రెడ్డి, ఉట్కూర్ బిజెవైఎం టౌన్ అధ్యక్షుడు రమేష్, శంకర్, నర్సింలు, ఉప్పర్‌పల్లి ఆంజనేయులు, యువరాజు, నవీన్‌రెడ్డి, బెక్కర్‌పల్లి రవిందర్‌రెడ్డి, నరేష్‌శెట్టి, సుల్తాన్, నరేష్‌రెడ్డి, సురెందర్‌రెడ్డి, రాజుపల్లి శ్రీను, కుర్వ బీరప్ప, చెన్నకేశవ్, పూలశ్రీను, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన: ఎస్సై వెంకటేష్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

భీల్లాఘణపురం,డిసెంబర్ 02 ప్రభాతవార్త: కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై ఎస్సై వెంకటేష్ గౌడ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు తెలుపవద్దని అన్నారు. సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతా వివరాలు తెలిపితే క్షణాల్లో బ్యాంకులో నిల్వ చేసిన డబ్బులు మాయం చేస్తారని అన్నారు. సమాజంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని గుర్తు చేశారు. అధికారులమని చెప్పుకుంటూ ఫోన్లు చేసి ఏటీఎం కార్డు నెంబర్లు సీవీవీ నెంబర్లు పిన్ నెంబర్లు అడిగే వారిని నమ్మరాదని తెలిపారు. లోన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు లోప్ యాప్ లో ఫోన సమాచారాన్ని సేకరించి ఫోన్ పే, గూగుల్ పే మనతో ఉండే నగదును చోరీ చేస్తారని అన్నారు. సైబర్ క్రైమ్ కు గురైతే 1930 నెంబర్ కు ఫోన్ చేయాలని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనిమనలో ఉండే శ్రద్ధగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు . గ్రామాల్లో బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలను ప్రోత్సహించిన కేసులు నమదు చేస్తామని అన్నారు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరగరాదని అన్నారు. సైబర్ నేరాలపై బాల్య వివాహాలపై విద్యార్థులు గ్రామాల్లో అవగాహన కల్పించి చైతన్య పరచాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ ప్రశాంతి, ఉపాధ్యాయులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి..

సీఐటీయు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు

నిరసన ర్యాలీ చేస్తున్న సీఐటీయు నాయకులు

వనపర్తి టౌన్,డిసెంబర్ 02 ప్రభాతవార్త: కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహిచడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమ దోచుకుంటూ పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగా వ్యవహరిస్తోందని అన్నారు. కార్మికుల చమట చుక్కల రక్తతర్పనతో పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందని అన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో అప్పనంగా పెట్టుబడిదారులకు అంబానీ, ఆధానీ లకు అప్పజెప్పి ప్రజా సంపదను కారు చౌకగా కార్పోరేట్ల కంపెనీలకు అప్పజెప్పుతున్నారని ఆరోపించారు. ధరలను అదుపు చేయడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, కార్మికుల, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి కార్పోరేట్ల జపం పడుతుందని ఎద్దేవ చేశారు. ప్రమాదకరమైన 4లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రాములు, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, సీఐటీయు నాయకులు రమేష్, బాబు,ల క్ష్మయ్య, నాగన్న, గోవిందు, శాంతయ్య, నాగశేషి, సాయిలు, రాములు, గోపి, రామచందర్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

32వ వార్డులో పార్కు కంపౌండ్‌వాల్ నిర్మాణానికి రూ.13.25లక్షలు మంజూరు..

భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, కౌన్సిలర్ పెండెం నాగన్నయాదవ్

కంపౌండ్‌వాల్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మెన్ , కౌన్సిలర్

వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 02 ప్రభాతవార్త: వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డులో పార్కు కంపౌండ్ వాల్ నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రూ. 13.25లక్షలు మంజూరు చేసినట్లు ఆ వార్డు కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ తెలిపారు. గతంలో పార్కుకు సంబందించిన స్థలం అన్యాక్రాంతం కావడం పై మంత్రి దృష్టికి తీసుకెళ్లగా పట్టణ ప్రగతిలో నిధుల మంజూరు కు హామీ ఇచ్చిన మంత్రి ఇటీవల రూ.13.25లక్షలు కంపౌండ్‌వాల్ నిర్మాణానికి మంజూరు చేశారని ఆయన తెలిపారు. శుక్రవారం మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ స్థానిక కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ కంపౌండ్‌వాల్ నిర్మాణానికి భూమి చేశారు. మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లిన వెంటనే నిధులు మంజూరు చేయడం పై కౌన్సిలర్ హర్షం వ్యక్తం చేసి మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సత్యం సాగర్, కమిషనర్ విక్రంసింహా రెడ్డి, రహీం, టీపీఎస్ సుధాకర్, ఏఈ హేమలత, సుమన్, వార్డు అధ్యక్షులు మల్లికార్జున స్వామి, ధార్మరెడ్డి, ప్రభు లింగం, రామిరెడ్డి, కంది రమణ,నరసింహన్న, రవీందర్, రఘు నాయుడు, కంచె విజయలక్ష్మి, రమాదేవి, భాగ్యమ్మ, తదితరులు ఉన్నారు.

టీబీ సోకిన వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ..

టీబీ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

అమరచింత,డిసెంబర్ 02 ప్రభాతవార్త: అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ఆసుప్నతిలో టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం వనపర్తి జిల్లా డీఎంహెచ్ఓ రవిశంకర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, డీఎంఆరన ట్రస్ట్ సభ్యురాలు సౌజన్య రెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ రవిశంకర్ మాట్లాడుతూ దేశాయి ప్రకాష్ రెడ్డి సహకారంతో 21మంది టీబీ బాధితులకు పౌష్టికాహారం అందించడం సంతోషదాయకం బాదితులు క్రమం తప్పకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించి ప్రతి రోజు క్రమం తప్పకుండా మందులు వాడి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. తదనంతరం డీఎంఆర్ ట్రస్ట్ సభ్యురాలు సౌజన్య రెడ్డి మాట్లాడుతూ బాదితులు ప్రతి రోజు క్రమం తప్పకుండా మందులు వాడుతూ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని వ్యాధి ఇతరులకు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి రోజు ఇంట్లో ఉన్నప్పుడు బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించాలని ప్రతి రోజు నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో డా.లక్ష్మణ్ పటేల్, డా.నిసార్, డా.ప్రవీణ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మెన్ సయ్యద్ కలాం పాష, హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్ గౌడ్, ఆయూబ్‌ఖాన్, వెంకట్ రెడ్డి, రెడ్‌క్రాస్ సభ్యులు శ్యామ్, ల్యాబ్ టెక్నిషీయన్ రాజు, ఏఎన్ఎం లు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం..

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానిస్తున్న ఖాద్రియా కమిటీ సభ్యులు

కొత్తకోట,డిసెంబర్ 02 ప్రభాతవార్త: కొత్తకోట పట్టణానికి చెందిన అప్జల్ కుమారుడు మహ్మద్ తాజ్‌బేజ్ 2022లో నీట్‌లో మంచి ర్యాంకు సాధించి సిద్దిపేట జిల్లాలో మెడికల్ సీటు సాధించాడు. ఖాద్రియా మసీద్ కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మసీద్ కమిటీ అధ్యక్షులు ఎండి రహీం, అబ్దుల్ లతీఫ్, ఫయాజ్‌అలీ, హఫీజ్, సందాని, మజీద్ హీమం, సలాం, దావూద్ తదితరులు ఉన్నారు.

జిల్లా, మండల నిధుల పనులకు సర్పంచ్‌లు తీర్మాణాలు ఇవ్వాలి

మంజూరైన నిధులతో ఆరు నెలల్లోగా పనులు పూర్తి చేయాలి సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ సరిత వెల్లడి

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ సరిత

ఇటిక్యాల,డిసెంబరు 02 ప్రభాతవార్త : జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధుల నుండి మంజూరైన పనులకు సర్పంచ్‌లు సకాలంలో తీర్మాణాలు ఇవ్వాలని, మంజూరైన నిధుల నుండి ఆరు నెలల్లోగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పనులకు పూర్తి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ చైర్మన్ సరిత ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ చైర్మన్ సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ఎజెండాను చదివి వినిపించారు. ఈ సందర్భంగా పెద్దదిన్నె సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కోసం వచ్చిన మహిళను అనుకోకుండా సీరియస్ అయిన సమయంలో గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలంటే రాత్రి సమయంలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేసేలా చూడాలని, అలాగే పెద్దదిన్నెలో ఉపాధ్యాయుల కొరత ఉందని సభ దృష్టికి తెచ్చారు. అలాగే బట్లదిన్నె గ్రామ ఎంపిటిసి లూథర్ మాట్లాడుతూ 6 నెలలుగా సర్వసభ్య సమావేశంలో గ్రామంలో విద్యుత్ సమస్య తీర్చాలని కోరిన విద్యుత్ శాఖ అధికారి స్పందించడం లేదని సభ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా మండల పరిధిలోని ధర్మవరం గ్రామ ఉన్నత పాఠశాలలో కరెంటు బిల్లు కట్టకపోవడంతో రెండు నెలల క్రితం కరెంటు సరఫరాను నిలిపివేశారని జిల్లాలో ఎక్కడ కూడా ఇలాంటి ఘటన చోటు చేసుకోలేదని ఎంఈఓ రాజు జడ్పీ చైర్మన్ సరిత దృష్టికి తెచ్చారు. కరెంట్ కట్ చేయడం వల్ల రెండు నెలలుగా విద్యార్థులకు తాగునీటి సౌకర్యం లేక దూరం నుండి నీటిని తీసుకొచ్చి విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నామని ఎంఈఓ సభ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ సరిత జిల్లా స్థాయిలో సంబంధిత శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో కరెంటు బిల్లులు కట్టని పాఠశాలలకు కరెంటు సరఫరా నిలిపివేయరాదని ప్రభుత్వ పాఠశాలలు కాబట్టి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వ పాఠశాలలకు కొంత సమయం ఇవ్వాలని జిల్లాలో ప్రతి పాఠశాలకు కరెంటు సరఫరా చేసేలా ఆ శాఖ అధికారిని చైర్మన్ సరిత ఆదేశించారు. అంతేకాక రెండు సంవత్సరాలుగా గార్లపాడు సమీపంలో ఉన్న హైలెవల్ కొత్తబ్రిడ్జి పనులను ప్రారంభించకుండా అలాగే వదిలేయడంతో ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని త్వరగా నిర్మాణం చేపట్టాలా చూడాలని సంబంధిత ఏఈని జడ్పీ చైర్మన్ ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుజాత, ఎంపిడిఓ రాఘవ, సూపరింటెండెంట్ రమాదేవి, సర్పంచ్‌లు జయచంద్రారెడ్డి,గోవర్ధన్‌రెడ్డి, జోగుల రవి, ఈదన్న, మల్లన్న, ఎంపిటిసిలు రాముడు, కేశన్న, లూథర్, మహిళా సర్పంచ్‌లు, ఎంపిటసిలు, పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు, డా. సందీప్‌నాయక్,ఎంఈఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో నెలకొన్న సమస్యలపై పోరాటం..

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్‌రెడ్డి

తాడూరులో జరిగిన బిజెపి కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్‌రెడ్డి

ఉప్పునుంతల,డిసెంబరు 02 ప్రభాతవార్త : మండలంలో నెలకొన్న సమస్యలపై బిజెపి పార్టీ ప్రణాళిక ప్రకారం పోరాటం చేస్తుందని కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని తాడూరు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు వావిలాల రమేష్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలువురు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరెంద్రమోడీ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పథకాలపై ప్రజలకు వివరించాలని, భవిష్యత్తులో అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతికార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఆయన అన్నారు. నెలకొన్న సమస్యలపై ఈనెల 19న తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టాలని సమావేశంలో ఏకగ్రీవ తీర్మాణం చేశారు. మండలంలో కొన్ని గ్రామాలకు రోడ్డుమార్గం సక్రమంగా లేకపోవడం పట్ల ప్రజాప్రతినిధుల అలసత్వంతో నెలకొన్న సమస్యలపై అర్హులై ఉండి పెన్షన్ రానివారిని గుర్తించాలని సూచించారు. మండలంలోని మొల్గర, ఉల్పర దుందుబి వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించేందుకు నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్యవర్గ సమావేశంలో అధికార ప్రతినిధి కట్ట సుధాకర్‌రెడ్డితో పాటు మేడ్చల్ జిల్లా ఇంచార్జి వేముల నరెందర్‌రావు, పార్లమెంట్ కన్వీనర్ కొండల్‌రెడ్డి, అచ్చంపేట అసెంబ్లీ నాయకులు సతీష్ మాదిగ, శ్రీకాంత్ భీమా, అచ్చంపేట ఇంఛార్జి ప్రభారి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనునాయక్, సైదులు యాదవ్, మామిడాల జగన్‌గౌడ్, బ్రహ్మచారి, తోళ్ల మహేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, జగపతిరావు, పార్టీ కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పిఎం కిసాన్‌కు ఈకెవైసి తప్పనిసరి చేయించుకోవాలి..

మండల వ్యవసాయాధికారిణి సునిత

ఈకెవైసి చేయించుకోని రైతుల జాబితాను విడుదల చేస్తున్న మండల వ్యవసాయాధికారిణి సునిత

ఉప్పునుంతల,డిసెంబరు 02 ప్రభాతవార్త : మండలంలోని మామిళ్లపల్లి క్లస్టర్ పరిధిలోని దాసర్లపల్లి, ఉప్పరిపల్లి, మామిళ్లపల్లి గ్రామాలలో శుక్రవారం మండల వ్యవసాయాధికారిణి సునిత పీఎం కిసాన్ లబ్దిదారులకు ఈకెవైసిపై అవగాహన కల్పించారు. భూమి కలిగిన ప్రతి రైతు తన బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయించుకోవాలని ఈకెవైసి చేయించుకోనివారికి పీఎం కిసాన్ కింద వచ్చే డబ్బులు జమ కావని సూచించారు. రైతులు ఈ నెల 10 వరకు సమీపంలోని మీ సేవా కేంద్రాల్లో గాని, కామన్ సర్వీస్ సెంటర్‌లలో ఆన్‌లైన్ చేయించుకోవాలని సూచించారు. ఈకెవైసి చేయించుకోని రైతుల జాబితాను ఆమె విడుదల చేశారు. కార్యక్రమంలో ఎఓతో పాటు మామిళ్లపల్లి ఏఈఓ సువర్ణ, సర్పంచ్ స్వర్ణలత, రైతులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల... మండల కేంద్రమైన ఉప్పునుంతలలో శుక్రవారం పిఎం కిసాన్ కింద రైతులు ఈకెవైసిని వెంటనే అప్‌డేట్ చేయించుకోవాలని మండల విస్తీర్ణాధికారిణి మంజుల సూచించారు. ఈకెవైసి చేయించుకోని రైతులకు సీఎం కిసాన్ కింద సంవత్సరానికి రూ. 6వేలు జమ కావడం జరగదని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు శ్రీను, పరశురాములు, తిరుపతయ్యగౌడ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో... మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం పీఎం కిసాన్ కింద లబ్దిపొందేరైతులు వెంటనే బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయించుకోవాలని ఏఈఓ రవికుమార్ సూచించారు. పీఎం కిసాన్ లబ్దిదారులు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని అందుబాటులో ఉన్న మీసేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్‌లో రైతులు ఆధార్ కార్డు బ్యాంకు లింకు చేయించుకోవాలని ఆధార్ లింకు ఉన్న ఫోన్ నంబర్‌ను అనుసంధానం చేయించుకోవాలని సూచించారు. సమావేశంలో ఏఈఓతో పాటు సింగిల్‌విండో డైరెక్టర్ రవిందర్‌రావు, తిరుపతయ్యగౌడ్, రైతులు పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయడంపై వనపర్తి గౌడ సంఘం నేతల హర్షం..

సీఎం కేసీఆర్, మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం...

సీఎం కేసీఆర్, మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్న గౌడ సంఘం నేతలు

వనపర్తిటౌన్,డిసెంబర్ 02 ప్రభాతవార్త: హైదరాబాద్ ట్యాంబ్ బండ్ పై గౌడ సంఘం ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం వనపర్తి జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ చౌక్‌లో సీఎం కేసీఆర్ మంత్రులు సింగిరెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున హైదరాబాద్ లోని ట్యాంకు బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిలప్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 360 సంవత్సరాల క్రితం తెలంగాణ ప్రాంతంలోని అణగారిన తరగతుల హక్కుల కోసం విరోచిత పోరాటం చేసి సంపన్నుల చేతిలో హతమైన సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర గణనీయమైందని మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధించిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ దిశగా పయనిస్తున్న ఈ తరుణంలో పూర్వపు తెలంగాణ వీరుల చరిత్రను ఈ తరానికి అందించే విధంగా సర్దార్ సర్వాయి పాపన్న త్యాగానికి ప్రతికగా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కేసీఆర్ కే ఈ ఘనత దక్కుతుందని కొనియాడారు. ఇందుకు కృషి చేసిన మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం నేతలు మాట్లాడుతూ వనపర్తి పట్టంలో కూడా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని మంత్రి నిరంజన్ రెడ్డి చొరవతో నెలకొల్పాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం నేతలు శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, సురేష్ గౌడ్, కౌన్సిలర్ మధూసూధన్ గౌడ్, రామన్ గౌడ్, భగవంతుడు, పలుస శ్రీనివాస్ గౌడ్, కృపానంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా సివిల్ రైట్స్ డే..

ఉద్దేశాన్ని పక్కదోవ పట్టిస్తున్న అధికారులు..

మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్ 02 ప్రభాతవార్త: సమాజంలో నివసించే పౌరులంతా సమానమేనని ఇందులో ఎటువంటి కుల వివక్ష అసమానతలు ఉన్నా వాటన్నింటిని విడనాడాలని సమాజంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించే విధంగా మార్గం చూపేందుకు ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులకే ప్రతి నెల మండలంలోని ఒక గ్రామాన్ని ఎంచుకొని వాటి పరిష్కారం దిశగా పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నారు. కానీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అధికారులు దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించాలి. కానీ ఏ గ్రామాలైతే పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నారో ఆ గ్రామంలోని దళితులకు ముందస్తుగా టామ్ టామ్ ద్వారా లేదా ప్రతి ఇంటికి రెవెన్యూ లేదా పంచాయితీ సిబ్బంది ద్వారా సమాచారం అందించాలి. కానీ రెవెన్యూ అధికారులు కొందరికి మాత్రమే ఫోన్ ద్వారా సమాచారం తెలియజేస్తూ ఏడాదిలో ఎప్పుడో ఒక నెల పౌరహక్కుల దినోత్సవాన్ని జరుపుతూ గ్రామాల్లో సామాన్యులకు మిగతా వారికి ఎవరికి సమాచారం కూడా తెలియజేయలేదని సమావేశం నిర్వహించే సమయానికి అందుబాటులో ఉన్న వారిని, రోడ్డు వెంట వెళ్లేవారిని తీసుకువచ్చి సమావేశం నిర్వహిస్తూ అధికారులు చేతులు దులుపుకుంటూ మమ అనిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా దళిత కాలనీకి చెందిన వ్యక్తులే ఈ ఆరోపణలు చేస్తున్నారు. ముందస్తు సమాచారం అందిస్తే తమ సమస్యలను చెప్పుకునేవారమని గతంలో కూడా ఇక్కడ పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారని ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ కమిటీ విజ్ఞప్తి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని దళితులు అంటున్నారు. గతంలో ఎప్పుడో జరిగిన కొన్ని సివిల్ రైట్స్ డే సమావేశాల్లో కూడా ప్రస్తావించిన సమస్యలు నేటికి పరిష్కారం కాకపోవడం చూస్తే అధికారుల నిర్లక్ష్యం ఏపాటిదో అర్థమవుతుంది. ఈ సివిల్ రైట్స్‌డే లో అన్ని శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉండగా కేవలం కొన్ని శాఖలకు సంబందించిన అధికారులు మాత్రమే పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడి కుటుంబాన్ని పరామర్శించిన రంజిత్‌కుమార్

మల్దకల్, డిసెంబరు 02 ప్రభాతవార్త : మండల నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అమరవాయి విష్ణు సతీమణికి వెన్నముక సర్జరీ జరగడం వల్ల వారి కుటుంబాన్ని పరామర్శించిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్, కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, కార్యదర్శి సోషల్ మీడియా ఇంఛార్జి శేషంపల్లి అంజి, తిమ్మప్ప, బీసన్న, లక్ష్మన్న, వెంకటేష్‌గౌడ్, ఆశన్న,నేతన్న, రాజు, కృష్ణ, గుండన్న, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి..

వనపర్తి రూరల్,డిసెంబర్ 02 ప్రభాతవార్త: వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి సివిల్ సప్లై హమాలీ సంఘం తెలంగాన రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ విజయ కుమార్ కలిసి ఈనెల 4వ తేదీన మహబూబ్‌నగర్‌లో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు హామాలీ సంఘం నాయకులను, కార్మికులను కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గోపాల్, వెంకటయ్య, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

##

సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, డిసెంబర్2, ప్రభాతవార్త: పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిట వరమని మహబూబ్‌నగర్ఎమ్మెల్సీ కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన లబ్ధిదారులు మాధవులుకు రూ.52వేలు, కృష్ణయ్యకు రూ.16వేలు, జంగయ్యకు రూ.40వేలు, శ్రీశైలంగౌడ్‌కు రూ.25 వేలు,అనితకు రూ.24వేలు,అంజమ్మకురూ.22వేలు, కనుకమ్మకు రూ.21, 500లు, వెంకటయ్యకు రూ.18వేలు చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ

సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. అదే విధంగా బీటీ రోడ్ల మంజూరుకు సహకరించినఎమ్మెల్సీని తలకొండపల్లి మండల ప్రజా ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రకటనలకు ఆకర్షితులై మోసపోకూడదు

◆ టిసిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.బాల్‌రాజు

మక్తల్,డిసెంబరు2 ప్రభాతవార్త: మాగనూరు మండల కేంద్రంలోని శ్రీశ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవాలయ ఆవరణలో శుక్రవారం తెలంగాణ కన్స్యూమర్ ఫోరం మాగనూరు మండల అధ్యక్షులు పి.బాల్‌రామ్ ఆధ్వర్యంలో ఎజెండా అంశాలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిసిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.బాల్‌రాజు హాజరై మాట్లాడారు. తెలంగాణ కన్స్యూమర్ ఫోరం సంబంధించిన చట్టాలపై ఎజెండా అంశాలపై టిసిఎఫ్ కమిటి సభ్యులు వివరించారు. వినియోగదారులు ఎక్కువై ఆశతోనే మోసపోతున్నారని కొన్నప్పుడు ప్రతి వస్తువు నాణ్యతను పరిశీలించాలని, ప్రకటనలకు ఆకర్షితులై మోసపోకూడదని, సరైన బిల్లు తీసుకోవాలని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మనం జాగ్రత్తగా లేకుంటే అవతలి వ్యక్తి మోసం చేయడానికి ఎక్కువ అవకాశం ఉందని వినియోగదారులు నిత్యం కొంటున్న ప్రతి వస్తువుపై ముందుగానే అవగాహన కలిగి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న వాటిని ఎంపిక చేసుకోవాలన్నారు. అంతేకాక జాగ్రత్తలు పాటించాని

మాట్లాడుతున్న తెలంగాణ కన్స్యూమర్ ఫోరం అధ్యక్షులు

మోసపోయిన సందర్భంలో ఆ వస్తువు, సేవలపై వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం పరిష్కారం పొందవచ్చని తెలిపారు. అనంతరం నూతన సంవత్సర 2023కు సంబంధించిన క్యాలెండర్ ఆవిష్కరణ గురించి తెలియజేశారు.కార్యక్రమంలో టిసిఎఫ్‌మాగనూరు మండలఅధ్యక్షులు పి. బాల్‌రామ్, ప్రధాన కార్యదర్శి ఎల్. అశోక్, ట్రెజర్ నర్సింహులు, మక్తల్ మండల అధ్యక్షులు ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపటి సిఎం బహిరంగ సభను విజయవంతం చేద్దాం

◆జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్,డిసెంబర్ 2 ప్రభాతవార్త: ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలతో పాటు భారీ బహిరంగ సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేద్దామని పెద్దఎత్తున టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బహిరంగ సభకు హాజరుకావాలని జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ పిలుపునిచ్చారు. వనపర్తి పట్టణం 10వ వార్డు నాగవరంలో ఆ వార్డు టీఆర్ఎస్ అధ్యక్షులు పెద్ద ముక్కల రవి అధ్యక్షతన టీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం 33 వార్డుల్లో టీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమకారులు పెద్దఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫైటన డైరెక్టర్, రాజనగరం సింగిల్‌విండో అధ్యక్షులు విజయ్ కుమార్, నాగవరం సింగిల్‌విండో అధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరం జ్యోతి, నాగవరం సింగిల్‌విండో డైరెక్టర్ చిన్నారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్, సుధాకర్, సోషల్ మీడియా నాగరాజు, రఘు నాయుడు, వెంటన్న, పెద్ద ముక్కల మహేష్, కృష్ణయ్య, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, డిసెంబర్2, ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటిలోని 18వ వార్డుకు చెందిన అబ్దుల్ రవూఫ్ మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతున్న విషయం కాలనీ వాసుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం అబ్దుల్ రవూఫ్‌ను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు అబ్దుల్ ఖాదర్, మొహమ్మద్ ఉస్మాన్, రవి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్, హసన్, షఫీ తదితరులు ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలందించండి

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

శివపార్వతిని, గులాం హుస్సేన్ పరామర్శిస్తున్న మంత్రి

వనపర్తి ప్రతినిధి,డిసెంబర్2 ప్రభాతవార్త: మెరుగైన వైద్య సేవలందించి రోగులు త్వరగా కోలుకొని ఇంటికి వెళ్లే విధంగా వారికి వైద్యం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిమ్స్ వైద్యులను కోరారు. అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వనపర్తి పట్టణానికి చెందిన డా.ఎండి గులాం హుస్సేన్, గోపాలోపేట మండలం ఏదుట్ల గ్రామానికి చెందిన శివపార్వతిలను మంత్రి పరామర్శించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుంటారని వారికి మనోధైర్యం ఇచ్చారు.

సీఎం కేసీఆర్ బహిరంగ సభకు దళితులు అధిక సంఖ్యలో హాజరుకావాలి

దళితవాడలో పర్యటిస్తున్న మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి

పెద్దమందడి,డిసెంబర్2 ప్రభాతవార్త: ఈనెల 4వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభకు పెద్దమందడి మండలం నుండి పెద్దఎత్తున దళితులు హాజరుకావాలని మాజీ జడ్పీటీసీ కొమ్మ వెంకటస్వామి, గ్రామపంచాయితీ వార్డు సభ్యులు కురుమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలోని దళితవాడలో వారు పర్యటించి ఇంటింటికి వెళ్లి సీఎం మీటింగ్ కు హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంజనేయులు, దేవేందర్, వెల్డింగ్ కృష్ణ, బాయిగల శ్రీనివాసులు, శ్రీనివాసులు, గిల్లి రాజు, తదితరులు ఉన్నారు.

అయ్యప్ప క్షేత్రంలో ప్రత్యేక పూజలు

అయ్యప్ప క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న సీబీఐ జాయింట్ డైరెక్టర్ కృష్ణమూర్తిగౌడ్ దంపతులు

కొత్తకోట,డిసెంబర్ 2 ప్రభాతవార్త: కొత్తకోట పట్టంలోని అయ్యప్ప అన్నదాన క్షేత్రంలో శుక్రవారం సీబీఐ జాయింట్ డైరెక్టర్ కృష్ణమూర్తి గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తకోట, మదనాపురం మండలాల శాఖ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం నిర్వహిస్తుండగా వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా తన వంతుగా విరాళాన్ని అన్నదానానికి ఇస్తానని తెలిపారు. సీబీఐ జాయింట్ డైరెక్టర్ కృష్ణమూర్తి గౌడ్ రజిత దంపతులను అయ్యప్ప సేవా సమితి వారు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు దూపం నాగరాజు,లింగేశ్వర్,శ్యామ్ సుందర్‌గౌడ్, సత్యం సాగర్, శివానంద స్వామి,రవికుమార్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఎంహెచ్‌ఓకు వినతి

కొత్తకోట,డిసెంబర్ 2 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం జనవరి 18 నుండి ప్రారంభిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో 2019 కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సహాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.సాయినాథ్ రెడ్డి కి శుక్రవారం జిల్లా ఆప్తాలామిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మక్బుల్ పాష లు వినతి పత్రం అందజేశారు. తమకు గతంలో పని చేసిన అనుభవం ఉందని, ఈ కంటి వెలుగు కార్యక్రమంలో ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. వినతి పత్రం అందజేసినవారిలో మక్బుల్‌పాష,పృథ్వీరాజ్,బాలరాజు, అనిల్ కుమార్,సాబేరాఅలీ,ఐశ్వర్య, నాగరాజు, సావిత్రి, మంజుల, తదితరులు ఉన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకై కృషి చేయాలి

కల్వకుర్తి, డిసెంబర్2, ప్రభాతవార్త: విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని గట్టి పట్టుదలతో కృషి చేస్తే లక్ష్య సాధనకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ విద్యార్థులకు భరోసా కల్పించారు. కల్వకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థినులకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ గోవర్ధన్, పీఎసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బాలయ్య, మండల పార్టీ అధ్యక్షులు విజయ్‌గౌడ్, మున్సిపల్ కన్వీనర్ మధు, పీఎసీఎస్ డైరెక్టర్ బన్నె శ్రీనివాస్, నాయకులు కిశోర్‌రెడ్డి, సంజీవ్‌యాదవ్, భాస్కర్‌రావు, ఎంఈఓ బాసునాయక్, ఎంపీడీఓ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?

సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి రామలింగం

మక్తల్,డిసెంబరు2 ప్రభాతవార్త: మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు అమర్ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి రామలింగం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటాదేశంలో ఉన్న నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత ప్రభుత్వ పరంగా లక్ష యాభైవేల ఉద్యోగాలను ఇచ్చిన ఘనత కెసిఆర్‌దని మళ్లీ నిన్నటికి నిన్న తొమ్మిది వేల ఐదువందల ప్రభుత్వ ఉద్యోగాల పరంగా నోటిఫికేషన్ విడుదలైంది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇంకా ప్రభుత్వ పరంగా ఉద్యోగాల జాతర ఉంటుంది. ఈ దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోపని చేస్తున్న వారిని ప్రవేట్ చేస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వానిదేనన్నారు. నిరుద్యోగులకు శుభవార్త రాబోయే మరో రెండు,మూడు నెలల్లో కెసిఆర్ మాటల్లోనే వింటారని అన్నారు. బిఆర్ఎస్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మధు, నర్సింహారెడ్డి, మొగులప్ప, అనిల్ ఉన్నారు.

పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్

◆ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు

ఉప్పునుంతల,డిసెంబరు2 ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉప్పునుంతల నుంచి గట్టుకాడిపల్లికి వెళ్లే మార్గంలో శుక్రవారం సాయంత్రం మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోవడంతో నీళ్లు ఎగిసిపడుతున్నాయి. దీంతో ఆ మార్గం గుండా వెళ్లే వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని కోరారు.

కుటుంబ కలహాలతో ఇద్దరు మృతి

మల్లయ్య

అంజయ్య

వంగూరు, డిసెంబం2, ప్రభాతవార్త: వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంజయ్య (55), మల్లయ్య (50)లు కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్ఐ కురుమూర్తి వివరాల మేరకు... మృతుడు మల్లయ్య కుమారుడు ఫిర్యాదు మేరకు గత మూడు నెలల క్రితం మల్లయ్య తల్లి ముత్తమ్మ మృతి చెందినది. ముత్తమ్మ దగ్గరున్న అభరణాలు పంపకం విషయంలో తగాదాలు చోటు చేసుకోవడంతో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి మామ అంజయ్య దగ్గర ఉంచారు. గురువారం రోజు పెద్ధనాన్న, పెద్దమ్మ కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ వద్ద పంచాయతీ నిర్వహించి నాన్న మల్లయ్యను బూతు మాటలు తిట్టి చేయి చేసుకోవడంతో పాటు అదే రోజు సాయంత్రం మామ అంజయ్య మల్లయ్యను వారితో ఎందుకు తగాదా పెట్టుకున్నావని తిట్టి చేయి చేసుకున్నాడు. అవమానాన్ని భరించలేనని మల్లయ్య ఇంటికి ఫోన్ చేసి చనిపోవడమే ఉత్తమం అని చెప్పాడు. మల్లయ్య భార్య, బావమరిది పొలం దగ్గరకు వెళ్లి వెతుకగా అప్పటికే పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా..ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో ఆమనగల్లు సమీపంలో మృతి చెందాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. మల్లయ్య మృతి చెందడంతో అంజయ్య కూడా పురుగుల మందు తాగి మృతి చెందాడు.

శిక్షణ అభ్యర్థులకు ఉచిత వైద్య శిబిరం

అచ్చంపేట,డిసెంబర్2, ప్రభాతవార్త: అచ్చంపేటనియోజకవర్గ కేంద్రంలో అచ్చంపేట పరిసర ప్రాంతాలకు చెందిన యువతీ, యువకులు ఎన్టీఆర్ మిని స్టేడియంలో ఎస్ఐ,కానిస్టేబుల్ ఉద్యోగాలకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు యశోద ఆసుపత్రి వైద్య బృందంచే సీబీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ శిబిరంలోబీపీ,షుగర్, ఈసీజీ, ఈఎంఓ నిర్వహించిఅభ్యర్థులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని మాట్లాడారు. ఉద్యోగాలకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఉచితంగా వైద్య సేవలను అందించి వారికి తోడ్పాటునందించామన్నారు.శిక్షణ సమయంలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయి ఆరోగ్యాన్ని కాపాడుకొని శిక్షణ పొందుతూ ఉద్యోగాలను సంపాదించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అమ్రాబాద్ జెడ్పీటీసీ, డాక్టర్ అనురాధ, వైద్య బృందం ఉన్నారు.

ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

దేవరకద్ర,డిసెంబరు2 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమలక్ష్మమ్మ,రాజేంద్రప్రసాద్‌ల కుమారుడు,కోడలు దోమన వీన్‌కుమార్,వాణిశ్రీల దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగాఅమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదతరపూజలు నిర్వహించారు.ఈసందర్భంగా వాసవిమాత అమ్మవారుఅలంకరణలో భక్తులకుదర్శనమిచ్చారు.అలాగే దోమనవీన్ కుమార్, వాణిశ్రీ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఘనంగా కుంకుమార్చన: దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం

దేవరకద్రలో వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్య వైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

చెక్‌పోస్టు దగ్గర అప్రమత్తంగా ఉండాలి

మక్తల్‌డిసెంబరు 2 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యాన్ని నారాయణపేట జిల్లాలోకి అనుమతించకుండా మక్తల్ పోలీస్ లిమిట్స్‌లో చందాపూర్ స్టేజీ దగ్గర ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును సిఐ సీతయ్య ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. చెక్‌పోస్టు దగ్గర పోలీస్, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చే వరి ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలోనికి అనుమతించరాదని,ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని తనిఖీ నిర్వహించే వాహనాలను ఒక రిజిస్టర్ పెట్టి వాహనాల నంబర్స్ రాసుకోవాలని సిఐ సూచించారు.వరిధాన్యం వాహనాలు ఏమైనా వస్తే వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని మళ్లీ రిటర్న్ పంపించాలని వాహనాలను జిల్లాలోకి ఎట్టి పరిస్థతుల్లో అనుమతించరాదని తెలిపారు. చెక్‌పోస్టు దగ్గర

చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న సిఐ సీతయ్య

విధులు నిర్వర్తించే పోలీసు అధికారులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగితెలుసుకున్నారు.అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎస్సైకి సూచించారు.

ఎర్రవల్లి చౌరస్తా పచ్చగా పరిశుభ్రంగా ఉండాలి

● ఎర్రవల్లి చౌరస్తాను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

ఇటిక్యాల,డిసెంబరు 2 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ సముదాయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని దీంతో రోడ్డు మార్గంలో ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చే అవకాశం ఉంటుందని జాతీయ రహదారి ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే రోడ్డువెంట ఉన్న డివైడర్లకు రంగులు, మధ్యలో రోడ్డుకు ఇరువైపులా పచ్చని మొక్కలు నాటేలా చూడాలని డిపిఓ శ్యాంసుందర్, డిఎల్‌పిఓ వెంకట్‌రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మహ్మద్ అలీని, స్థానిక ఎంపిఓ భాస్కర్, సర్పంచ్ రవిని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ఆదేశించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా మండల పరిధిలోని బీచుపల్లి, ఎర్రవలిన చౌరస్త, అనంతపురం, జమ్మిచెడు, గద్వాల వరకు రహదారి వెంట మొక్కలు ఉండేలా చూసుకోవాలని అలాగే రోడ్డు మార్గాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎండి మస్తాన్ పాల్గొన్నారు.

ప్రధాన రహదారిని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

నిరుద్యోగ భృతి చెల్లించాలని తహసీల్దార్‌కు వినతి

రాజాపూర్,డిసెంబరు 2 ప్రభాతవార్త : యువకులు,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని కోరుతూ రాజాపూర్ తహసిల్దార్ రాంబాయికి శుక్రవారం బిజెవైఎం నాయకులు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెవైఎం మండల అధ్యక్షులు ఆదిత్య మాట్లాడుతూ యువకులు, నిరుద్యోగులు పోరాడి ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి నేటివరకు ఉద్యోగ నియామకాలు జరపలేదు. ఉద్యోగ నియామకాలు లేక రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీలు ఇవ్వడం జరిగిందని కానీ వాటిని అమలులో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఉద్యోగ నోటిఫికేషన్లు చేపడతామంటూ నోటిఫికేషన్లు జారీచేసి దాదాపు సంవత్సరం అవుతున్నా ఏ ఒక్క ఉద్యోగ నియామకం జరగలేదు. నియామకాల జాప్యం వల్ల నిరుద్యోగులు,విద్యార్థులు కోచింగ్ సెంటర్లలో ప్రైవేట్ హాస్టల్లో ఫీజులు కట్టలేక తీవ్రమైన అవస్థలు పడుతున్నారు. కావున రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని భారతీయ యువమోర్చా

తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. బిజెవైఎం మండల అధ్యక్షులు ఆదిత్య, ప్రధాన కార్యదర్శులు లక్ష్మినారాయణ, రాము, శివ పాల్గొన్నారు.

సీఎం కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారు వెంకటేష్

రాజాపూర్,డిసెంబరు 2 ప్రభాతవార్త : ఆదివారం సాయంత్రం 4. గం.లకు మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎంవిఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించే సీఎం కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్,టిఆర్ఎస్ యూత్‌వింగ్ మండల అధ్యక్షులు బంగారు వెంకటేష్ శుక్రవారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి కెసిఆర్ సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

నేడు భూగర్భజలాల హైడ్రాలజీ ప్రాజెక్టు ప్రారంభించనున్న కలెక్టర్

వెల్దండ,డిసెంబర్ 2, ప్రభాతవార్త: మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో శనివారం సాయంత్రం 3 గంటలకు భూగర్భజలాల జాతీయ హైడ్రాలజీ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ప్రారంభిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ మోహన్‌లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జల మట్టముల సేకరణ మరియు లెక్కింపు పరిధిని విస్తృతం చేయుటకు భూగర్భ జల శాఖ ద్వారా నూతనంగా 30 పిజోమీటర్లను నిర్మించి అందులో డిజిటల్ వాటర్ లెవల్ రికార్డర్‌లను ఏర్పాటు చేయనున్నారని తెలిపారు.

ఘనంగా వన భోజనాలు

వెల్దండ,డిసెంబర్2, ప్రభాతవార్త: మండల పరిధిలోని కంటోనిపల్లి గ్రామంలో గ్రామస్తులందరు గండికోట మైసమ్మ సామూహిక వన భోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరు డబ్బు మేళాలతో సమీప వ్యవసాయ పొలాల వద్ద మైసమ్మ అమ్మవారికి భోనాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. వంటావార్పు చేసుకొని దేవతలకు నైవేధ్యాలు సమర్పించి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ది రామకృష్ణ, ఉప సర్పంచ్ కంఠం సురేందర్‌తో పాటు గ్రామస్తులుందరు ఉన్నారు.

అంగన్‌వాడీలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కౌన్సిలర్

కల్వకుర్తి, డిసెంబర్ 2, ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటిలోని 7వ వార్డు సుభాష్‌నగర్‌లో ఉన్న అంగన్‌వాడీ స్కూల్‌లో గర్భిణీలకు, చిన్న పిల్లలకు ప్రతి రోజు మధ్యాహ్నం వడ్డిస్తున్న భోజనాన్ని కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందించాలని అంగన్‌వాడీ స్కూల్ టీచర్‌కు సూచించారు. గర్భిణీలకు, గుడ్లు, పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో రావుల చెన్నకేశవులు, అంగన్‌వాడీ ఆయా లింగమ్మ, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

కల్వకుర్తి, డిసెంబర్2, ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని సర్వే నెం.99లో వడ్డెర గుడిసెల్లో మంగళవారం రోజు బాధితురాలు వసంత గుడిసె ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయింది. ఇట్టి విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసంతకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వసంత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, తాహేర్ అలీ, మహమూద్, వెంకటయ్య, గణేష్, వెంకటేష్, కాలనీ వాసులు, మహిళలు తదితరులు ఉన్నారు.

విద్యార్థులను అలరించిన మ్యాజిక్‌షో

మక్తల్,డిసెంబరు 2 ప్రభాతవార్త: పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మ్యాజిక్ షో విద్యార్థులను ఎంతగానో అలరించింది. ములుగు జిల్లాకు చెందిన ఇంద్రజాలికుడు మార్తరవి ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాజిక్‌షోకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మూఢనమ్మకాలు దొంగ బాబాల గురించి వాళ్లు చేసే వింతలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మ్యాజిక్‌లోని కొన్ని ట్రిక్స్ విద్యార్థులకు పరిచయం చేశారు. మ్యాజిక్‌షో ఎంతగానో అలరించిందన పలువురు విద్యార్థులు తెలిపారు.

అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థిక సాయం

రాజాపూర్,డిసెంబరు 2 ప్రభాతవార్త: రాజాపూర్ మండలంలోని మోత్కులకుంట తండా గ్రామ పంచాయతీకి చెందిన సభావత్ నాణ్యనాయక్ (75) మృతి చెందాడు. సభావత్ రవి (32) ప్రమాదవశాత్తు మరణించాడు. మృతికి సంతాపం తెలిపి ఆర్థిక సాయాన్ని ప్రకటించిన టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి అంత్యక్రియల ఖర్చుల కోసం మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం యువసేన నాయకుల ద్వారా అందించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ రవినాయక్, రాజాపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హన్మగళ్ల నరసింహులు, కొర్రతండా సర్పంచ్ హన్యానాయక్, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నరహరి, మాజీ సర్పంచ్ కృష్ణనాయక్, టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనునాయక్, బాలీశ్వర్, ధర్మ, అంబ్రియ్య, మంగ్యనాయక్, టిఆర్ఎస్ నాయకులు, యువసేన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దొరికిన సెల్‌ఫోన్లు: బాధితులకు అప్పగించిన పోలీసులు

ఇటిక్యాల,డిసెంబరు 2 ప్రభాతవార్త : మండల పరిధిలో వివిధ సందర్భాల్లో వివిధ చోట్ల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఇటిక్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు పోగొట్టుకుపోయిన సెల్‌ఫోన్‌లను గుర్తించి శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నలుగురు ఫిర్యాదుదారులకు ఇటిక్యాల ఎస్సై గోకారి సెల్‌ఫోన్‌లను అప్పగించారు. దీంతో ఫిర్యాదుదారులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఏకాగ్రతతో చదివి విజయం సాధించాలి

లింగాల,డిసెంబరు 2 ప్రభాతవార్త: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఏకాగ్రతతో చదివి విజయం సాధించాలని సైకాలజిస్టు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకాలజిస్టు శ్రీనివాసులు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్టు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా స్వేచ్ఛ వాతావరణంలో పరీక్షలు రాయాలని, అప్పుడే అనుకున్నది సాధిస్తామన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు. చదువుతోపాటు సమాజంలో ఎవరితో ఎలా మెలగాలో సూచించారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని విజయం సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు చదువులో బాగా రాణించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. అనంతరం సైకాలజిస్టు శ్రీనివాసులుకు పాఠశాల బృందం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయులు అరవింద్, పురుషోత్తం, సుందర్య, జంగయ్య, పరశురాములు, విష్ణు, నిర్మల, సునితమ్మ,నిరంజన్, చాంప్లి, రవికుమార్, అఫ్రోఫ్, రహిమా పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలు పెంచాలని తహసీల్దార్‌కు వినతి

శ్రీరంగాపురం,డిసెంబర్ 2 ప్రభాతవార్త: మండల బీఎస్పీ పార్టీ తరుపున కొత్త రేషన్ దుకాణాల గురించి తహసిల్దార్ అబ్రహం లింకన్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. శ్రీరంగాపూర్ టౌన్ లో రెండు రేషన్ షాపులు ఉన్నందున వాటి పరిధిలో ఒక్కొక్క షాప్ కు ఎనిమిది వందల చొప్పుల రెండు షాపులకు కలిపి మొత్తం 1600 రేషన్ కార్డులు ఉన్నట్లు సమాచారం ఉన్నందున, వీటితో పాటు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు పెట్టుకున్న వారు కూడా చాలా మంది ఉన్నారు. కావున ప్రభుత్వం జీఓ ప్రకారం ప్రతి 500 రేషన్ కార్డులకు ఒక రేషన్ దుకానం ఉండాలి. కనుక మండల హెడ్ క్వార్టర్‌లో ఇంకా రెండు రేషన్ షాపులు అవసరం ఉన్నందున అవి ఒకటి బీసీలకు, ఒకటి మైనార్టీలకు, ఒక ఓసీ అగ్రవర్ణాల పేదలకు,ఎస్సీలకు ఒకటి చొప్పున కేటాయిస్తూ కొత్త రేషన్ కార్డులు, రెండు రేషన్ దుకాణాలు కొత్తగా మంజూరు చేసి టౌన్‌లో ఉన్న నిరుద్యోగులకు కనీసం జీవనోపాధి కల్పిస్తారని వినతి పత్రంలో కోరుతున్నట్లు బీఎస్పీ పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా బీఎస్పీ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, టౌన్ కన్వీనర్ భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు ఆర్పీ బీసన్న, వార్డు మెంబర్ చంద్రశేఖర్, రాజే, మంద మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్ధంతి బహిరంగసభ కరపత్రం విడుదల

గండీడ్,డిసెంబరు 2 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని కొమిరెడ్డిపల్లి గ్రామంలో డిసెంబర్ 6న నంచర్లగేట్‌లోని పల్లవి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే డా.బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి బహిరంగ సభ కరపత్రాన్ని ఉమ్మడి గండీడ్ మండల జడ్పీటిసి మాచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో రాములు అడ్వకేట్, మాజీ ఎంపిటిసి కప్లాపూర్ ఆశన్న,మాజీ జడ్పీటిసి జంగాల వెంకటన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి గోపాల్ నాయక్, చెక్క నర్సింలు, తేజ, కటిక వెంకటేష్, కొమిరెడ్డిపల్లి యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభను విజయవంతం చేద్దాం!

భిల్లాఘణపురం,డిసెంబర్ 2 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని శుక్రవారం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలవాలని అన్నారు. రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని ప్రజలు భారీగా తరలి రావాలని కోరారు. సీఎం బహిరంగ సభకు వచ్చే వారికోసం వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సీఎం కేసీఆర్ మహబూబ్‌నగర్ జిల్లాలో నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం పలు శంకుస్థాపనలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్, సర్పంచులు డా.వెంకటరమన, రాజు నాయక్, శేషయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణయ్య గౌడ్, వెంకటేష్,విక్రమ్, ఆంజనేయులుగౌడ్, బుచ్చిబాబు గౌడ్, సత్యం, బాల్‌రెడ్డి, కృష్ణయ్య, రాంచందర్, మల్లేష్, టీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుతాం..!

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమ్ముతున్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుంటామన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రామగుండం ఎన్టీపీసీలో ప్రైవేటు పెట్టుబడులను ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అవోక్, నాయకులు హుస్సేన్, మోహన్, మౌలాలి, రామస్వామి, వెంకటస్వామి, అశోక్, నరేష్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లను నమోదు చేసుకోవాలి

● వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ ఎలక్షన్ కమిషన్ నితేష్ కుమార్

వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 2 ప్రభాతవార్త: ప్రత్యేక ఓటర్ సవరణ జాబితా-2023 రూపకల్పనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ కుమార్ వ్యాస్ సూచించారు. శుక్రవారం ఢిల్లీ నుండి డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర ఉన్నత అధికారులు అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరున్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ సవరణ జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రత్యేక ఓటరు కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారివి ఓటుహక్కు కల్పించాలని ఆయన తెలిపారు. విద్యా సంస్థల్లో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు తమ పేరును నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు, సవరణలు ఉన్నట్లైయితే వాటిని సవరణ చేసి తుది ఓటర్ జాబితా పకడ్బందీగా తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రదాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ 2022, నవంబర్9వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఫామ్-6 ద్వారా 1,49,975 దరఖాస్తులు రాగా 19,298 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఫామ్-7 ద్వారా 43,839 దరఖాస్తులు స్వీకరించగా ఇందులో 9,605 పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఫామ్-8 ద్వారా 38,762 దరఖాస్తులు స్వీకరించగా 7,782 దరఖాస్తులు పరిస్కరించనట్లు ఆయన సూచించారు. ఇంకా పరిష్కారం కానీ పెండింగ్ దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నాయని ఆయన తెలిపారు. 2,95,85,004 ఓటర్లకు గాను 1,67,91,349 మంది ఫామ్-6(బి)ద్వారా ఆధార్ లింక్ చేసుకోవడం జరిగిందని, 56.76% ఆధార్ లింక్ దరఖాస్తులలో 42.69% ఆన్‌లైన్ ద్వారా 14.07 ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఫారం-8 ద్వారా ఓటర్ కార్డులో మార్పులు, సవరణలు చేసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర

వీసీలో మాట్లాడుతున్న డిప్యూటీ ఎలక్షన్ కమిషన్ నితేస్ కుమార్, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్

వ్యాప్తంగా ప్రత్యేక ఓటరు నమోదు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌వీఎస్‌పీ.ఇన్, సీఈఓ.తెలంగాణ.నిక్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఓటరు నమోదుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, ఎలక్షన్ సూపరిండెంట్ రమేష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట,డిసెంబరు 2 ప్రభాతవార్త : 2023 జనవరి ఒకటి నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తవుతున్న ప్రతి యువత ఓటరు జాబితాలో తమపేరు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 26,27వ తేదీలలో ప్రత్యేక ఓటరు ఎన్‌రోల్‌మెంట్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా డిసెంబర్ 3,4 తేదీల్లో ప్రతిపోలింగ్ బూత్‌లో బిఎల్ఓలు ఉండి ఓటరు నమోదు కార్యక్రమం చేపడతారని తెలిపారు. ఓటరు నమోదుకు తమ సమీపంలోని పోలింగ్ స్టేషన్‌కు తగిన ధృవపత్రాలు, ఆధార్, ఫొటో వంటివి తీసుకువెళ్లి ఫారం 6 తీసుకుని పూరించి బిఎల్ఓకు ఇచ్చేయాలని తెలిపారు.జనవరి ఒకటి 2023 తేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సుపూర్తి కానున్నవారు, ఇప్పటికే 18 సంవత్సరాల వయస్సు పూర్తయిన దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక క్యాంపెయిన్ రోజుల్లో బిఎల్ఓలు ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఓటరు నమోదుకు ఆన్‌లైన్ ద్వారా కాని ఫారం 6 ద్వారా కానీ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవచ్చన్నారు. జాబితాలో మార్పు, చేర్పులు, చనిపోయిన ఓటర్ల పేర్ల తొలగింపు, పోలింగ్ స్టేషన్ మార్పు వంటివి సైతం ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

గొర్రె కాపరుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి

వెల్దండ, డిసెంబర్ 2, ప్రభాతవార్త: గొర్రె కాపరుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అన్ని విధాల కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రూ.10లక్షల నిధులతో గొర్రె కాపరుల భవన నిర్మాణ పనులకు శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, యాదవ్ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్, రాజు యాదవ్‌లతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని కులవృత్తుల అభివృద్ధికై అధిక నిధులు కేటాయించి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. దేశంలో కనివిని ఎరుగుని పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కుల వృత్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ యాదవ సోదరుల అభివృద్ధికి గొర్రెలను సబ్సిడీ ద్వారా అభివృద్ధికి దోహద పడుతున్నారన్నారు. అదే విధంగా బీరప్ప, మల్లిఖార్జున స్వామి దేవాలయాలాభివృద్ధి కోసం రూ.ఒక్కొలక్ష అందజేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ మోహన్‌లాల్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, సర్పంచ్ వెంకటమ్మ, బీరయ్య, పత్యనాయక్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, రవీందర్‌యాదవ్, శ్రీశైలం, భీమయ్యగౌడ్, నర్సింహ్మ ముదిరాజ్, తానేష్, అలీ, ఆంజనేయులు, బాల్ లక్ష్మయ్య, ఉన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

దేశానికి సైంటిస్టులను తయారు చేసేది ఉపాధ్యాయులే

● మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

అయిజ,డిసెంబరు 2 ప్రభాతవార్త: దేశానికి సైంటిస్టులను తయారు చేసి పంపించేది ఉపాధ్యాయులని మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఇన్స్పైర్ వైజ్ఞానిక గణిత, పర్యావరణ జిల్లాస్థాయి ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై మాట్లాడుతూ జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను పట్టణంలో నిర్వహించడం ఈ ప్రాంత విద్యార్థుల ఎదుగుదలకు దోహద పడుతుందని ఈ అవకాశాన్ని ప్రతిఒక్క విద్యార్థి సందర్శించి వారు వారిమీద శక్తిని నిరూపించుకోవాలని తెలిపారు. అనంతరం అక్కడ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అంతకు ముందు డీఈఓ మహ్మద్ సిరాజుద్దిన్ ఆధ్వర్యంలో అక్కడ సందర్శించేందుకు వచ్చిన విద్యార్థులకు అల్పాహారం అందించారు. అలాగే జిల్లాస్థాయి సైన్స్ ఫేర్‌కు రెండవ రోజు సందర్శకుల తాకిడి ఎక్కువైంది. సుమారు 60 పాఠశాలల నుండి 4500ల మంది విద్యార్థులు సందర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఇందులో ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు,ఆయాపార్టీలనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

సగరుల న్యాయమైన డిమాండ్ల సాధనకు రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

● తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర

లింగాల,డిసెంబరు 2 ప్రభాతవార్త : సగరుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. లింగాల మండలం అంబట్‌పల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన సగరకుల జన గణన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సగరులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇతర కులాలకు ఇచ్చిన ప్రాధాన్యత సగరులకు ఇవ్వకపోవడం దురదృష్టకరమని, భవిష్యత్తులో సగరుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా సగరులను చైతన్యపరిచి ఉద్యమంచేపట్టనున్నట్లు తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సగర కుల జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సగరులకు, నాయకులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగరులను కదిలించి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో త్వరలో లక్ష మందితో సగర గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సగర గర్జన పేరుతో చేపట్టే ఈ బహిరంగ సభ ద్వారా ప్రభుత్వానికి, ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు తమ కులం చైతన్యాన్ని చాటనున్నట్లు తెలిపారు. అంబటిపల్లి సగర సంఘం అధ్యక్షులు భాష సగర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు మొల్లబాబు సగర,రాష్ట్ర మహిళా సగర సంఘం ఉపాధ్యక్షురాలు అతినారపు విజయలక్ష్మి, సగర,రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు అతినారపు పర్వతాలు సగర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మయ్య సగర, సంగారెడ్డి జిల్లా కోశాధికారి వేముల వెంకటయ్య సగర, అచ్చంపేట రైతుబంధు కమిటి ఛైర్మన్ బండపల్లి వెంకటయ్య సగర, అంబటిపల్లి ఉపసర్పంచ్ జనార్ధన్ సగర, అంబటిపల్లి సగర సంఘం ఉపాధ్యక్షులు వెంకటయ్య సగర, నాయకులు తిరుపతయ్య సగర, శివ సగర, యువజన సంఘం, మహిళాసంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 2, ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రి కాంట్రాక్ట్ పద్ధతిని పనిచేస్తున్న 36 మంది సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లకు పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌కు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి నుంచి జనరల్ ఆసుపత్రిగా రూపాంతరం చెందిన అందులో పనిచేసే సిబ్బందికి మాత్రం వేతనాలు చెల్లించకపోవడం కాంట్రాక్టర్ యొక్క నిర్లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి వర్కర్స్ యూనియన్ నాయకులు రాధ బాలకృష్ణమ్మ, మన్నెమ్మ, రంజాన్‌బి, జ్యోతి రేణుక, కృష్ణవేణి, శేఖర్, గిరి, బాలకృష్ణ, నారాయణ, వెంకటేష్, ఖలీల్ ఉన్నారు.

జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్

ఉప్పునుంతల,డిసెంబరు 2 ప్రభాతవార్త : మండల పరిధిలోని మర్రిపల్లి గ్రామంలో వరి క